నవభూమి
జిల్లా అనుబంధం
06 జనవరి,2025 సోమవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in



### ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా
- సిజెఎఫ్ఎస్ భూములను పరిశీలించిన రాజీవ్ రంజన్ మిశ్రా





**నెల్లూరు,జనవరి 5,(నవభూమి):**:ఉమ్మడిగా సాగుచేసిన పంటను సరైన ధరకు అమ్ముకునేందుకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ రైతులతో ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అన్నారు.ఆదివారం ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామంలో సి జె ఎఫ్ ఎస్ భూములను ఆయన పరిశీలించి అక్కడి ఎస్ సి రైతులతో ముఖాముఖి మాట్లాడారు.దాదాపు 13 ఏళ్ల క్రితం బీడుగా ఉన్న 250 ఎకరాల పొలాలు నేడు మామిడి, సపోట, నేరేడు తదితర పంటలతో కళకళలాడుతున్న వైనం,ఆయా రైతుల విజయగాధను నేరుగా వారి ద్వారా తెలుసుకున్నారు.ఉపాధి హామీ పథకమును పూర్తిగా సద్వినియోగం చేసుకున్నామని రైతులు తెలిపారు.అయితే పండించిన పంట ను సరైన ధరకు అమ్ముకోగలిగితేనే వారి కష్టార్జితానికి విలువ దక్కుతుందని కమిషన్ వారన్నారు. వ్యాపారుల చేతిలో మోసపోకుండా



ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం వారి సొంత ఇంటి గురించి, ఆర్థిక స్థితిగతుల గురించి విచారించారు. ఈ సందర్భంగా వారి పర్యటనకు గుర్తుగా నేరేడు మొక్కను నాటారు.ఈ పర్యటనలో ఆత్మకూరు ఆర్డీఓ పావని,ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు,సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

### తపాలా జీవిత భీమా ప్రిమేయం సేకరణలో నాలుగు

# రాష్ట్రస్థాయి బహుమతులు





### చంద్రబాబు ఇకనైనా

# నిద్రలేవాలి

- అన్నదమ్ముల ఇసుక దోపిడీని అరికట్టాలి





**రావులపాలెం ఆలమూరు, జనవరి 5 (నవభూమి విలేకరి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇకనైనా నిద్రలేచి కొత్తపేట నియోజకవర్గంలో అన్నదమ్ముల ఇసుక దోపిడీని అరికట్టాలని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆదివారం ఆలమూరు మండలం జొన్నాడలో మోహన్ రెడ్డి ఆఫీస్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఉచిత ఇసుక పేరు చెప్పి దోచేస్తున్నారని టిడిపి అనుకూల దిన పత్రిక వార్తా కథనం ప్రచురించిందని తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే సత్యానందరావు ప్రోత్సాహంతో కూటమి నాయకులు ఇసుకను పగలంతా డంపింగ్ చేసి, రాత్రంతా లిఫ్టింగ్ చేసి రోజుకు సుమారు రూ. 40 లక్షల వరకు సంపాదిస్తున్నారని ఒక ఛానల్లో వచ్చిందని ఆయన తెలిపారు. బంటా పేరుతో రూ. 600 వసూలు చేసి లేబర్ కురూ. 300 మాత్రమే ఇస్తున్నారు, దయచేసి శ్రామికుల కడుపు కొట్టొద్దని ఆయన అన్నారు.చంద్రబాబు నాయుడు గారు చెప్పేది ఒకటి చేసేది ఒకటి, ఒకవైపున ఇసుక దోపిడీని అరికడదాం అని చెప్పి, రెండోవైపున ప్రజలను దోచుకు తినండి అని చెప్పి ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.చంద్రబాబు నాయుడు గతంలో ఇదే జొన్నాడలో సక్రమంగా నిల్వ చేసిన ఇసుక గుట్టతో సెల్ఫీ తీసుకుని ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపించారని, ఇప్పుడు కూడా వచ్చి అక్రమ ఇసుక తో సెల్ఫీ తీసుకోవాలని సవాల్ చేశారు. అనంతరం అక్రమంగా నిల్వ చేసిన ఇసుక గుట్టల వద్దకు నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్ళి ఇసుక గుట్టపై నుంచుని కలియుగ కుంభకర్ణుడు చంద్రబాబు నాయుడు నిద్రలేవాలి, చంద్రబాబు ఇకనైనా నిద్రలేవాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇసుక దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల ముఖ్యనాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు..

# నందిగామ ప్రజలకు అందుబాటులో పద్మ శ్రీ హాస్పిటల్

## 24/7.... అందుబాటులో హాస్పిటల్ సిబ్బంది!

## తక్కువ రాయితీతోనే ఆపరేషన్‌లు!






**నందిగామ:(జి.కొండూరు నవభూమిప్రతినిధి జనవరి05):**వైద్యో నారాయణో హరి అనేందుకు కొంతమంది శ్రమిస్తుంటారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో అలాంటి వ్యక్తులు ఇంకా ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుమానదు. దేవుడు జన్మను ప్రసాదిస్తే వైద్యుడు పునర్జన్మను ఇస్తాడని వాస్తవమే%ొ% కానీ డబ్బునే లక్ష్యంగా చేసుకుని వైద్యం చేసే ఈ రోజుల్లో... నందిగామ పట్టణంలో రామన్నపేట రోడ్ లో నెలకొని ఉన్న పద్మశ్రీ హాస్పిటల్ డాక్టర్ సురేష్ బాబు నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ తక్కువ రాయితీతో ఆపరేషన్లు చేస్తూ,అనేక జబ్బులకు ట్రీట్మెంట్ చేస్తూ, రోగులకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న డాక్టర్ సురేష్ బాబు గా చెప్పుకోవచ్చు.రోగం చిన్నదైనా....పెద్దదైన రోగి చెప్పే మాటలు ఓపిగ్గా వింటూ హడావుడి లేకుండా...ట్రీట్మెంట్,సర్జరీలు చేసే డాక్టర్ గా, డాక్టర్ సురేష్ బాబుని చెప్పవచ్చు.నందిగామ పట్టణ ప్రజలకు పద్మశ్రీ హాస్పిటల్ అందుబాటులో ఉండటం ఒక వరంగా చెప్పుకోవచ్చు.24 గంటల హాస్పటల్ సిబ్బందితో ఎమర్జెన్సీ కేసులో నిమిత్తం ట్రీట్ చేయడంలో డాక్టర్ సురేష్ బాబు రూటే సపరేట్ గా చెప్పుకోవచ్చు.అలాగే పేద,మధ్య తరగతి రోగులకు అత్యవసర ట్రీట్మెంట్ కు పద్మశ్రీ హాస్పిటల్ ఉండటం ఒక వరంగా చెప్పుకోవచ్చు.అలాగే రానున్న రోజుల్లో కంచికచర్ల జుజ్జురు రోడ్ లో రోగులకు మరెన్నో సేవలు అందించేందుకు పద్మశ్రీ హాస్పిటల్ నెలకొల్పడం జరుగుతుందని డాక్టర్ సురేష్ బాబు తెలిపారు.

# నేడు మీకోసం కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా

**ప్రకాశం జిల్లా. నవభూమి జనవరి 6** ఒంగోలులోని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించాల్సిన మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీవ్ రంజన్ మిశ్రా వన్ మ్యాన్ కమిషన్ పర్యటన జిల్లాలో ఉన్నందున, సోమవారం పీజిఆర్ఎప్ హాలులో దళితుల నుంచి అర్జీలు సేకరించే కార్యక్రమం ఉన్న నేపథ్యంలో రద్దు చేసినట్లు తెలిపారు. దూరప్రాంతాల ప్రజలు ఎవరూ ఒంగోలు రావద్దని ఆమె కోరారు..



# హైందవ శంఖారావానికి పెద్ద ఎత్తున

## తరలి వెళ్లిన టిడిపి.జనసేన కుటమి నాయకులు








**దెందులూరు.జనవరి5 నవభూమి** హైందవ శంఖారావానికి దెందులూరు మండలం గోపన్న పాలెం గ్రామం నుంచి మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు.గ్రామపార్టీ అధ్యక్షుడు చింత సుబ్బారావు.టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ.సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము.బజారు గణేష్.తెలుగు యువత నాయకులు బొర్రా చందు.మాజీ ఎంపిటీసీ కొలాంటి భవాని ప్రసాద్.జనసేన మండల నేత.మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు తదితరుల ఆధ్వర్యంలో దెందులూరు మండలం గోపన్న పాలెం గ్రామం నుంచి గన్నవరంలో జరిగే హైందవ శంఖారావాన్ని భక్తులు బస్సు బయలుదేరి వెళ్లారు . గాలయగూడెంలో బిజెపి మండల అధ్యక్షుడు మందూరి బుజ్జి గోపాల్. గ్రామ టిడిపి అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు. తెలుగు యువత అధ్యక్షులు దొరేపల్లి రమేష్. జనసేన నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు తదితరుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్ అనేక ధార్మిక సంస్థలు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. సనాతన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహాయ సహకారాలు కృషి కి మద్దతుగా లక్షలాదిమంది హైందవ శంఖారావానికి వచ్చారని అన్నారు

## తపాలా జీవిత భీమా ప్రిమేయం సేకరణలో నాలుగు

# రాష్ట్రస్థాయి బహుమతులు





**ఏలూరు–నవభూమి:** డివిజన్ తపాలా ఉద్యోగులు తపాలా జీవిత బీమా మరియు గ్రామీణ తపాల జీవిత బీమా ప్రీమియం సేకరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో నాలుగు బహుమతులు సాధించారని జిల్లా సూపరిండెంట్ శ్రీకర్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి విజేతలకు అభినందన సభ మరియు తపాలా ఉద్యోగులతో సమీక్ష సమావేశం.. అదేవిధంగా ఏలూరు జిల్లా డివిజన్ కు సంబంధించి పొదుపు ఖాతాల మేళ ఈనెల 7వ తారీఖున మానవతా ఫంక్షన్ హాల్... గురవాయిగూడెం... జంగారెడ్డిగూడెం నందు సాయంత్రం నిర్వహిస్తామని తెలియజేశారు..... అదేవిధంగా ఏలూరు జిల్లాలో తపాలా జీవిత బీమా ప్రీమియం సేకరణ మరియు పొదుపు ఖాతాల సేకరణలో అత్యుత్తమ ప్రతిభ కలిగిన తపాలా ఉద్యోగులకు సన్మానిస్తామని తెలియజేశారు... దీంతోపాటు సదరు సమీక్ష సమావేశంలో.. ఉద్యోగులకు ఒత్తిడి లేకుండా పనిచేయుట... మానసిక స్వాంతన.... మొదలు అంశాలపై శిక్షణ ను కూడా సదరు సమీక్ష సమావేశంలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు... డిసెంబర్ నెలలో ఏలూరు డివిజన్ తపాల ఉద్యోగులు సుమారు కోటి రూపాయలు ప్రీమియం వరకు సేకరించారని తెలియజేశారు... తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ తో తపాల జీవిత బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని... వాటిని అందరూ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని.... ఇన్కమ్ టాక్స్ కన్సషన్ కూడా దీనివల్ల వర్తిస్తుందని తెలియజేశారు... తపాలా శాఖ పూర్తిస్థాయిలో ఆన్లైన్లో లావాదేవీ నిర్వహిస్తున్నదని... తపాలా శాఖలో ఎస్బిఐ అకౌంట్ ఓపెన్ చేసినచో ఎక్కడి నుంచి అయినా దాన్ని నడిపించుకోవచ్చు అని తెలియజేశారు... అదేవిధంగా ఈ జనవరి 24వ తేదీన.. జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా... పది సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతాలో తెరిచే విధంగా... ఆరోజు జిల్లా వ్యాప్తంగా డ్రైవ్

## భీమడోలు బార్ అసోసియేషన్

# సభ్యులు ప్రసాద్ బాబు మృతి



**భీమడోలు–నవభూమి:** భీమడోలు బార్ అసోసియేషన్ సభ్యులు అర్జ వారి గూడెం గ్రామస్తులు ప్రముఖ న్యాయవాది గొటి కలప్రసాద్ బాబు ఆదివారం అర్ధరాత్రి ఏలూరు వైద్యశాలలో మృతి చెందారు .ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు .ఇద్దరు కుమారులు న్యాయవాదులు. ఒక కుమారుడు ఇంజనీర్.,ప్రసాద్ బాబు మృతి పట్ల భీమడోలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ఈదా వెంకటరత్నం న్యాయవాదులు కాలి నాగేశ్వరరావు కాళీ గంగరాజు పి రాజారామ్ ఇతర న్యాయవాదులు పాస్టర్లు ఉపాధ్యాయులు స్నేహితులుసంతాపం తెలియజేశారు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఆదివారం సాయంత్రం ప్రసాద్ బాబు అంత్యక్రియలు అర్జవారిగూడెంలో జరిగాయి.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ






**అనంతపురం జనవరి 05 నవభూమి** అనంతపురం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ (అటానమస్) కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎంపీ తెలిపారు.ప్రతి మనిషి జీవితంలో తాము చదువుకున్న కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం ద్వారా పాత మిత్రులను, గురువులను కలవడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మన కళాశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించగలగడం చాలా సంతృప్తిని ఇస్తుంది. ఇవి నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి మరిన్ని అవకాశాలను కల్పిస్తాయని నాకు నమ్మకం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పూర్వపు విద్యార్థులు ఎన్నో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఎంపీ స్పష్టం చేశారు. గురువులను , తల్లిదండ్రులను గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి ఎల్ రెడ్డి సెక్రెటరీ నిర్మలమ్మ , రిటైర్డు చీఫ్ కమర్షియల్ %ం% ఇన్కమ్ టాక్స్ నరసింహప్ప , రమేష్ బాబు నాగభూషణం , డాక్టర్ ప్రభాకర్ , డాక్టర్ శివ చంద్ర , సత్యనారాయణ పాల్గొన్నారు.అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలియజేస్తున్నానని ఎం పీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

## 6న శింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

**డివిజన్‌కు సంబంధించి శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ**

**శింగనమల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, జనవరి 05 నవభూమి** ఈనెల 06వ తేదీన సింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగనమల నియోజకవర్గానికి సంబంధించి సింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 06వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. సింగనమల నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు.

### నాగలమడక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# రథోత్సవంలో పరిటాల సునీత

- ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికిన పావగడ ఎమ్మెల్యే, మాజీ మంత్రి
- సుబ్రహ్మణ్య షష్టి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- స్వయంగా రథాన్ని లాగిన పరిటాల సునీత





**అనంతపురం జనవరి 05 నవభూమి** ఆంధ్రా, కర్ణాటక సరిహద్దులోఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాగలమడక శ్రీ వళ్ళీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దర్శించుకున్నారు. నాగలమడకలో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలు రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పూజాది కార్యక్రమాలు, రథోత్సవంలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు మాజీ మంత్రి వెంకటరమణప్ప, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్, ఆలయ అధికారులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలకగా, పురోహితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా హెూమం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే సునీత స్థానిక ఎమ్మెల్యే వెంకటేష్ గారితో కలసి రథానికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవాన్ని ప్రారంభించి స్వయంగా కాసేపు రథాన్ని లాగారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు అంతా మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. నాగలమడక వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో జరిగిన షష్టి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# ఆరోగ్య సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

- అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ
- మెరుగైన సమాజం కోసం క్రీడాకారులు కృషి చేయాలి





**అనంతపురం సిటీ జనవరి 05 నవభూమి** అనంతపురం నగరంలోని జేఎన్టీయూ క్రీడా ప్రాంగణంలో ఆదివారం మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పోటీలను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించి కీలక ఉపన్యాసం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్య సమాజమే లక్ష్యంగా శారీరక మానసిక వికాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు అన్ని వయసుల వారికి ఉపయోగపడతాయని వారి ఆరోగ్యానికి ఆనందానికి కారణమవుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ రావు , ఎస్కేయూ రిజిస్ట్రర్ రమేష్ బాబు , ఎస్కేయూ మాజీ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ సుధాకర్ బాబు , ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండయ్య జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది గురు ప్రసాద్ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, మా అసోసియేషన్ ప్రెసిడెంట్ కోమలపాటి సుధాకర్ బాబు కార్యదర్శి సికిందర్ , మా కమిటీ సభ్యులు , దాతలు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే విజేతలకు మెడల్స్ ను మా అధ్యక్షులు కోమలపాటి సుధాకర్ చేతులమీదుగా బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే పింఛన్లు అందాలి



**బాపట్ల – నవభూమి :** అర్హులైన లబ్ధిదారులకే పింఛన్లు అందాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ఆదివారం తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారుల వివరాలు పునఃపరిశీలించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేయుచున్న వివిధ రకాలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మొత్తంను అనర్హులు కూడా పొందుచున్నారని పింఛన్‌దారుల అర్హతలను తిరిగి పరిశీలించాలని క్షేత్రస్థాయి నుండి ఫిర్యాదుల అందిన దృష్ట్యా ప్రభుత్వం వారు ముందస్తుగ ఆరోగ్య,దివ్యాంగుల పింఛన్‌దారులకు సంబందించిన అంగవైకల్యంను పునఃపరిశీలన చేయనున్నారు.ఇందులో భాగంగా వివిధ విభాగాలకు చెందిన వైద్యులను టీముగా ఏర్పాటు చేసి పక్షవాతం,యాక్సిడెంట్ తదితరాలు వలన మంచానికే పరిమితమైన వారిని వారి ఇళ్ళ వద్దనే సోమవారం నుండి పరిశీలన ప్రక్రియ ప్రారంభించనున్నట్లు చెప్పారు.బాపట్ల జిల్లాకు కేటాయించబడిన మూడు వైద్య బృందాలతో షెడ్యూల్‌లో తెలిపిన విధంగా 25 మండలాలలో ఉన్న 643 మంది నడవలేని స్థితిలో మంచానికే పరిమితమై ఉండి రూ.15000 చొప్పున పింఛన్ తీసుకునే పింఛన్‌దారులకు యొక్క అంగవైకల్య శాతంను పునఃపరిశీలనను సోమవారం నుండి ఈ నెల 28 వరకు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాబితాలో పింఛన్‌దారుల సహకరించి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## కొండేటి కోటేశ్వరరావుకు ఆత్మీయ వీడ్కోలు పలికిన అధికారులు,బంధుమిత్రులు







**నెల్లూరు,జనవరి 5,(నవభూమి)::** సుమారు 30 సంవత్సరాలుగా ఎక్సైజ్ శాఖలో వివిధ హోదాలలో కొండేటి కోటేశ్వరావు విధులు నిర్వహించి.. 2024వ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన కొండేటి కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా నెల్లూరు నగరంలోని ఓ కల్యాణ మండపంలో పదవి విరమణ సన్మాన అభినందన సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ఆత్మీయ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, బంధుమిత్రులు పాల్గొని.. ఉద్యోగ విరమణ చేసిన కొండేటి కోటేశ్వరరావుకు పూలమాలలు,పుష్ప గుచ్చాలు,శాలువాలతో ఘనంగా సత్కరించి.. ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఎక్సైజ్ శాఖలో వివిధ హోదాలలో కొండేటి కోటేశ్వరావు సుమారు 30 సంవత్సరాలు విధులు నిర్వహించి.. ఎక్సైజ్ శాఖకే కొండేటి కోటేశ్వరావు మంచి పేరు తీసుకొని వచ్చారని పలువురు అధికారులు,బంధుమిత్రులు కొనియాడారు.ఈ సందర్భంగా కొండేటి కోటేశ్వరావు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో .. సహకరించిన ఉన్నత అధికారులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తన ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన సభకు విచ్చేసి.. తనను పూల మాలలు,పుష్ప గుచ్చాలు శాలువాలతో సత్కరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, ఉద్యోగస్తులు,బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.






# స్ఫూర్తి ప్రదాత..అనంత వెంకటరెడ్డి

◆ 25వ వర్ధంతిలో వైఎస్ఆర్‌సీపీ నేతలు







**అనంతపురం బ్యూరో జనవరి 5 : నవభూమి** నేటి తరం రాజకీయ నాయకులకు అనంత వెంకటరెడ్డి స్ఫూర్తి ప్రదాత అని ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నేతలు తెలిపారు. ఆదివారం అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు, అనంత అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా అనంతపురంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జోహార్.. అనంత వెంకటరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరెడ్డి తనయుడు, వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అహుడా మాజీ ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్‌గౌడ్, రజక కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మీసాల రంగన్న తదితరులు మాట్లాడారు. ప్రజల కష్టాలు, రైతాంగ సమస్యల పరిష్కారానికి అనంతవెంకటరెడ్డిచూపిన చొరవ, చేసిన కృషి మరువలేనిదన్నారు. అనంత వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా రాజకీయ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా అనంత వెంకటరెడ్డి పని చేశారని.. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాలో కరువు నివారణ కోసం డీపీఏపీ పథకంను తీసుకొచ్చారని తెలిపారు. రాజకీయాల్లో వివాద రహితుడిగా ఉండడం చాలా అరుదని, కానీ అలాంటి ఘనతను అనంత వెంకటరెడ్డి సొంతం చేసుకున్నారన్నారు. ఈతరం రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయులని అన్నారు. హంద్రీనీవా తీసుకురావడానికి కృషి చేశారని, అందుకే వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం కాగానే హంద్రీనీవాకు అనంత వెంకటరెడ్డి పేరును పెట్టారని గుర్తు చేశారు. అనంత వెంకటరెడ్డి నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. ఫ్యాక్షన్ భయంకరంగా ఉన్న రోజుల్లో కూడా వాటి జోలికి వెళ్లకుండా, ప్రోత్సహించకుండా శాంతిభద్రతలకు సహకరిస్తూ రాజకీయాలు చేశారన్నారు. జిల్లాకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ గుర్తుంటాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రాంత ప్రయోజనాల కోసం అనంత వెంకటరెడ్డి పాటుపడ్డారన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యమాలను పరిచయం చేసిన వారిలో అనంత వెంకటరెడ్డి కూడా ఒకరని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో నీతినిజాయతీకి తన తండ్రి అనంత వెంకటరెడ్డి కట్టుబడి ఉన్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధేయవాదంతో ముందుకెళ్లారని, ఆయన బాటలోనే తానూ నడుస్తున్నానని చెప్పారు. నీతి, నిజాయతీతో ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగితే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతామన్నారు. తన తండ్రి స్ఫూర్తితో, ఆయన ఆశయాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.

## 10 గ్రాముల బంగారం కొనుగోలు చేయండి..

# 25 గ్రాముల వెండి గ్లాస్ ఉచితంగా పొందండి

◆ ఈ ఆఫర్ జనవరి 7 నుంచి 14వ తేది వరకు మాత్రమే ◆ అట్టహాసంగా హమీద జ్యువెలరీ ప్రారంభం

◆ ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి ◆ హమీద జ్యువెలరీ అధినేత అఫ్రోజ్

**నెల్లూరు,జనవరి 5,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు బివి నగర్ ప్రాంతంలో బెల్లం టీ షాప్ దగ్గర నూతన హమీద జ్యువెలరీ షాప్ ను ప్రారంభించామని.. హమీద జ్యువెలరీ ప్రారంభం సందర్భంగా 10 గ్రాముల బంగారం కొనుగోలు చేసిన కస్టమర్ కి 25 గ్రాముల వెండి గ్లాస్ ఉచితంగా అందిస్తున్నామని.. ఈ ఆఫర్ జనవరి 7వ తేదీ నుంచి 14 తేదీ వరకు మాత్రమే ఆఫర్ అందుబాటులో ఉంటుందని.. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని హమీద జ్యువెలరీ అధినేతలు జిలాని భాష,సయ్యద్ అఫ్రోజ్ కోరారు.నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్లో బివినగర్ బెల్లం టీ షాపు దగ్గర నూతన హమీద జ్యువెలరీ షాప్ ను హమీద జ్యువెలరీ అధినేతలు అధినేతలు జిలాని భాష,సయ్యద్ అఫ్రోజ్,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా హమీద జ్యువెలరీ షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా హమీద జ్యువెలరీ అధినేత సయ్యద్ అఫ్రోజ్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని కొరడా వీధిలో హమీద జ్యువెలరీ మొదటి బ్రాంచ్ ఉందని.. హమీద జ్యువెలరీ షాపును ఆదరిస్తున్న కస్టమర్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నెల్లూరు నగరంలోని బీబీనగర్ దగ్గర హమీద జ్యువెలరీ రెండవ బ్రాంచ్ ని ప్రారంభించామన్నారు.ఈ జ్యువెలరీ షాప్ లో 916 బంగారు ఆభరణాలు అన్ని మోడల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.కస్టమర్లకి నచ్చే విధంగా ఆర్డర్స్ పై 916 బంగారం ఆభరణాలు మోడల్స్,వెండి ఆర్టికల్స్ తయారు చేసి అందిస్తామన్నారు.బంగారం,వెండి కొనుగోలు చేసే వారందరూ నూతన హమీద జ్యువెలరీ షాపును సందర్శించి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.






## కాకాణితో ప్రసన్న భేటీ





**నెల్లూరు,జనవరి 5,(నవభూమి)::** ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి భేటీ అయ్యారు.నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సూచనల మేరకు కోవూరు నియోజకవర్గంలో పార్టీ పదవులు పొందిన పలువురిని కాకాణికి పరిచయం చేశారు.ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై కాకాణి, ప్రసన్నలు చర్చలు జరిపి,జిల్లాలో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించారు.జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సమర్ధవంతంగా,విజయపథంలో నడిపించేందుకు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సూచనలు ఎంతో దోహదపడుతున్నాయని సందర్భంగా కాకాణి తెలియజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పలు దఫాలు శాసనసభ్యునిగా,మంత్రిగా పనిచేసిన అనుభవంతో,ఎంతో అమూల్యమైన ఆయన సూచనలు,సలహాలు తీసుకొని,జిల్లాలో తిరిగి నూటికి నూరు శాతం అన్ని శాసనసభ స్థానాలు, పార్లమెంట్ స్థానాలలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా,విజయఢంకా మోగించడం ఖాయమని కాకాణి ధీమా వ్యక్తం చేశారు.

## కొత్త చెరువు అండర్ బ్రిడ్జినీ
# పై ఓవర్‌గా మార్చాలి

- కేంద్ర సహాయ మంత్రి సోమన్నను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ఆధునీకరణ కు ప్రత్యేక చర్యలు తీసుకోండి
- కేంద్ర సహాయ మంత్రికి ప్రశాంతి రైల్వే స్టేషన్‌లో
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఘనంగా స్వాగతం..

**అనంతపురం బ్యూరో జనవరి 05 నవభూమి** శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు రైల్వే అండర్ బ్రిడ్జినీ రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా మార్చాలని , కొత్తచెరువు రైల్వే స్టేషన్ సమీపంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు సౌకర్యంగా అండర్ బ్రిడ్జి నీ నిర్మించాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వినతి పత్రం అందజేశారు. పెనుగొండ రోడ్ ఓవర్ వంతెన ప్రారంభోత్సవానికి ఆదివారం విచ్చేసిన సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్న ను పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మహా సమాధి దర్శనార్ధం పుట్టపర్తికి రావాలని ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రికి పుట్టపర్తి ప్రశాంతి రైల్వే స్టేషన్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్చాం అందజేశారు. మంత్రికి సత్యసాయి బాబా ఫోటో బహుకరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రిని పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ను ఆధునికరించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కోరారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ, తప్పకుండా రైల్వే వంతెనలతోపాటు పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ఆధునికరణకు తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మంత్రి హామీ ఇచ్చారు. సత్యసాయి జిల్లా తో పాటు ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి హామీ ఇచ్చారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి,ఎంపీ పార్ధసారథి , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పెనుగొండ నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కురుబ కృష్ణమూర్తి మధ్యాహ్నం భోజనం చేసుకొని అక్కడినుండి ప్రశాంతి రైల్వే స్టేషన్ కు బయలు దేరి వెళ్ళారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ కు కేంద్రమంత్రి ప్రత్యేక ట్రైన్లో బయలు దేరి వెళ్ళారు. స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, బీసీ సంక్షేమ





శాఖ మంత్రి సవిత,ఎంపీ పార్ధసారథి లు పెనుకొండ నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కురుబ కృష్ణమూర్తి ప్రశాంతి రైల్వే స్టేషన్ లో కేంద్ర సహాయ మంత్రి సోమన్న కు వీడ్కోలు పలికారు

## కొత్తపేట ప్రభల ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

**కొత్తపేట జనవరి 5 (నవభూమి విలేఖరి):** సంక్రాంతి పండుగ సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే కొత్తపేట ప్రభల ఉత్సవాలు ( తీర్థం) శాంతియుతంగా జరిగేలా ఉత్సవ కమిటీ అన్ని చర్యలు తీసుకోవాలని రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్.విద్యాసాగర్ సూచించారు. కొత్తపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ప్రభల ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్సై జి.సురేంద్ర అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ విద్యాసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రభల ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలకు తావు లేదని స్పష్టం చేసారు. అశ్లీల నృత్యాలు మంచి సాంప్రదాయం కాదని, యువతకు క్రీడా పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు వంటివి నిర్వహించాలని హితవు పలికారు. నిబంధనలకు లోబడి ఉత్సవాలు జరుపుకోవాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, గుండాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కుపాదం మోపుతామన్నారు. బాణాసంచా కాల్పుల సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొత్తపేట ప్రభల తీర్థానికి వివిధ ప్రాంతాల నుంచి ఊరేగింపుగా ప్రభలను తీసుకొచ్చే సమయంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఉత్సవ కమిటీలు వ్యవహరించాలని సూచించారు. కుల, మత, రాజకీయ పరంగా రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా, వివాదాలు సృష్టించినా సహించేది లేదని చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల నిర్వాహకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా సంబంధిత వ్యక్తులతో పాటు నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ప్రజలు సంతోషంగా జరుపుకునేలా సమన్వయంతో పనిచేయాలని, పోలీసులు తీసుకునే చర్యలకు సహకరించాలని కోరారు.





# సోమవారం మీకోసం కార్యక్రమం రద్దు

## ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా



**ఒంగోలు, జనవరి 5 (నవభూమి)** ఒంగోలులోని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించాల్సిన మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ రంజన్ మిశ్రా వన్ మ్యాన్ కమిషన్ పర్యటన జిల్లాలో ఉన్నందున, సోమవారం పీజిఆర్ఎప్ హాలులో దళితుల నుంచి అర్జీలు సేకరించే కార్యక్రమం ఉన్న నేపథ్యంలో రద్దు చేసినట్లు తెలిపారు. దూరప్రాంతాల ప్రజలు ఎవరూ ఒంగోలు రావద్దని ఆమె కోరారు

# 7 వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా కలెక్టర్ .మహేష్ కుమార్



**అమలాపురం. జనవరి5(నవంబర్ ప్రతినిధి)** ఈనెల 7న వికాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదివారం తెలిపారు కరెక్ట్ లోని వికాస్ కార్యాలయంలో జరిగే జాబ్ మేళాలో నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగాల కల్పనకు వికాస సంస్థ భరోసా ఇస్తుందన్నారు ఉదయం తొమ్మిది గంటలకు . అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు స్వయంగా అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్ తో హాజరు కావాలన్నారు

# సృజనకు ప్రతిష్టాత్మక పురస్కారం



**అద్దంకి,జనవరి 5 (నవభూమి)** అద్దంకిలోని వాసవి కళ్యాణ మండపము నందు ఆదివారం పుట్టం రాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల విఖ్యాత సాహిత్య పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ అద్దంకి ప్రజలు చూపిస్తున్న ప్రేమ మరవలేదని అన్నారు. సినిమాలలోనే కాక కవిగా కూడా తన సాహిత్యాలకి మంచి పేరు రావడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ప్రజల మెచ్చేలా తెలుగులో తన మాటలు ఉంటాయని జొన్నవిత్తుల పేర్కొన్నారు. మహాకవి నన్నయ్య ప్రాసలో తన రచనలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాకులు శ్రీరామచంద్రమూర్తి, ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు సత్వరమే పరిష్కారం

**సంతమాగులూరు, – నవభూమి :** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమాలను నిర్వహిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. సంతమాగులూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 147 మంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. సమస్యలపై అందిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచించారు.



## రాష్ట్ర స్థాయి మాజీ సైనిక సంఘాల నాయకుల

# సమావేశం విజయవంతం

◆ మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర స్థాయి మాజీ సైనిక సంఘాల నాయకుల ఏర్పాటు చేసిన సమావేశం విజయవంతం అయిందని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు.?మంగళగిరి ఏపీఎస్పీ 6 వ బెటాలియన్ కన్వెన్షన్ హాల్ లో మాజీ సైనికులు సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్నిక ద్వారా మాజీ సైనికుల రాష్ట్ర కమిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్త మాజీ సైనిక నాయకులు కలసికట్టుగా పని చేయడానికి సిద్దం అయినారన్నారు. రాష్ట్ర స్థాయి సమావేశానికి కో ఆర్డినేటర్ లు గా వెటరన్ గోవిందరావు, తాండ్ర సాంబశివరావు, కటకం పూర్ణ చంద్ర రావు, సూరెడ్డి శివకుమార్ లు వ్యవహారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా ఏర్పడబోయే రాష్ట్ర స్థాయి మాజీ సైనిక కమిటీ మాజీ సైనికులకు, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం బ్రహ్మాస్త్రం లా పని చేస్తూ భరోసా ఇవ్వటానికి సిద్ధం గా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఏ మాజీ సైనికునికి అన్యాయం జరిగినా వెంటనే స్పందించడానికి అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందవలసిన సంక్షేమ విషయాలపై కూడా ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా పని చేస్తుందన్నారు. ఈరోజు జరిగిన సమావేశంలో బైలాను ఆమోదించి అడహక్ కమిటీ ఎన్నుకోవటం జరిగింది అని తెలియ జేశారు. అడహక్ కమిటీ రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులను సంప్రదించి దీటైన సమర్ధత కలిగిన నాయకులతో త్వరలో స్టేట్ అసోసియేషన్ ఏర్పాటు చేయ బడుతుందని తాండ్ర తెలిపారు. ఈ సమావేశానికి 26 జిల్లాల సైనిక ప్రతినిధులతో పాటు నేషనల్ ఎక్స్ సర్వీస్ మెన్ కో ఆర్డినేషన్ కమిటీ తరపున స్టేట్ ప్రెసిడెంట్ మూర్తి(రిటైర్డ్ డి ఐ జి), టి బి అర్ గ్రూప్స్ అధినేత టి భోగేశ్వరరావు, రాష్ట్ర సీనియర్ మాజీ సైనికులు నెప్పల్లీ నాగేశ్వరరావు, అన్నే రామారావు, సుంకర శేషగిరి రావు, అడపా శంకర్, పుట్టా ఆది శేష రెడ్డి, పేరయ్య చౌదరి, విశ్వేశ్వర రావు, శంకర రెడ్డి, శరత్ బాబు, రాముడు, ఏ పి నాయుడు, ఉమా మహేశ్వర రావు చిల్లా వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# భోజన పథకం విద్యార్థులకు వరం

**చీరాల, – నవభూమి :** డొక్కా సీతమ్మ భోజన పథకం పేరుతో జూనియర్ కళాశాలల్లో విద్యార్దులకు మధ్యాన్న భోజనం అందించటం విద్యార్థులకు ఓ వరమని ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య అన్నారు. స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మద్యాన్న భోజన పథకంను ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులకు మెరుగైన వనరులు, వసతులు కల్పనలో భాగంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేషలు మధ్యాన్న భోజన పథకం అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు ఎమ్మెల్యే కొండయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన విద్యార్థినులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. రుచి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీ హ్యాండ్లూమ్స్ ఛైర్పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత, మున్సిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్, డాక్టర్ పొగడదండ రవికుమార్, కళాశాల అధ్యాపకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం వరం లాంటిందని విద్యార్థులందరూ సద్వినియెగం చేసుకోవాలని ఎంపీపీ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. శనివారం బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన భోజన పథకాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులకు అధికారులు దగ్గరుండి భోజనం వడ్డించారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ప్రభుత్వం కాలేజీల్లో నాణ్యమైన బియ్యంతో భోజనం కూడా అందజేస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. సుధాకర్, ఎంఈవో రమేష్, ఉన్నత పాఠశాల హెచ్ఎం హనుమంతురావు, ఎంవీ ఫౌండేషన్ హరిహరన్రెడ్డి పాల్గొన్నారు.భోజన పథకాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఎంఈవో వస్రాంనాయక్ అన్నారు. శనివారం పథకాన్ని జూనియర్ కాలేజీలో ఎంఈవో ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డివి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగపర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వైద్యులు డాక్టర్ సీహెచ్.ఫణింద్రబాబు అన్నారు. శనివారం అద్దంకిలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ జూనియర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ పేరుతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని ఆ యన ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వరమ్మ, హెచ్ఎం శ్రీనివాసరావు, ఎంఈవోలు గంగాధర్, సుధాకరరావు, కౌన్సిలర్లు తిరుపతమ్మ, జాకీరా, రమేషబాబు, కంపా రజిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బీఏఆర్ అండ్ టీఏ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. ప్రిన్పిపాల్ శేషకుమారి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల సౌలభ్యం కోసం భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, హెచ్ఎం రాజశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

